

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం 16 జనవరి 2025 5 పేజీలు



# సంబురాల సంక్రాంతి..

## - ఊరూవాడ పండుగ వాతావరణం..
## - ఉత్సాహంగా భోగి మంటలు
## - రంగవల్లులతో నిండిపోయిన వాకిళ్లు..
## - నింగిలో పతంగుల సయ్యాటలు...





**సూర్య రాజంపేట**

**సంక్రాంతి తెలుగు లోగిళ్లకు సరికొత్త కళను తీసుకొచ్చింది. ఇంటింటా పండుగ వాతావరణం నెలకొన్నది. రంగవల్లులతో వాకిళ్లు మెరిసిపోతున్నాయి. నీలిమబ్బుల్లో రంగురంగుల పతంగుల సయ్యాటలు ఆకట్టుకుంటున్నాయి. ప్రతి ఇంటా పిండివంటల ఘుమఘుమలు నోరూరిస్తున్నాయి. డూడూ బసవన్నల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలతో ఊరూవాడ సందడిగా మారాయి. ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. శనివారం భోగి సందర్భంగా తెల్లవారుజామునే భోగి మంటలు వేసి వాటి చుట్టూ తిరుగుతూ ఆనందంగా ఆడి పాడారు. పిల్లలు, పెద్దలు పతంగులు ఎగురవేయడంలో నిమగ్నం కాగా, మగువలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఆదివారం సంక్రాంతి వేడుకను వైభవంగా నిర్వహించుకోన్నారు.**



ఎన్నో అనుభూతులు.. మరెన్నో మధుర జ్ఞాపకాలు.. సరికొత్త సందడికి ప్రణాళికలు.. సంక్రాంతి పండుగకు సర్వం సిద్ధమైంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ముంగిళ్లు రంగవల్లులతో ముస్తాబుకానున్నాయి. హరిలోరంగ.. రంగ హరిలో రంగ అనుకుంటూ వచ్చే హరిదాసులు, డూడూ బసవన్నల విన్యాసాలు ఆకట్టుకోనున్నాయి. గొబ్బెమ్మల సాక్షిగా పల్లెటూళ్లు బంతిపూల వనాలై స్వాగతం పలుకుతున్నాయి. సోమవారం రోజు భోగి పండుగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు..సంక్రాంతి నుంచి ఉత్తరాయణం పుణ్యకాలం ప్రారంభమవుతుంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి తర్వాత (మిగతా 2లో)

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్గా ప్రారంభించిన కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లా రైతుల చిరకాల వాంఛ నెర వేరింది. జాతీయ పసుపు బోర్డు (Turmeric board) నిజామాబాద్లో ఏర్పాటైంది. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్గా దీనిని ప్రారం భించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. నిజామా బాద్లో పసుపు బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా 2023 అక్టోబరు 1న మహబూబ్ నగర్ సభలో ప్రధాని మోదీ ప్రకటించారు. ఆ తర్వాత అక్టోబరు 4న కేంద్ర వాణిజ్యశాఖ దీనిపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసేదీ అందులో పేర్కొనలేదు. తాజాగా నిజామాబాద్ లో బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. దానికి ఛైర్మన్ గా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన భాజపా నాయకుడు పల్లె గంగారెడ్డిని నియమించింది.దీనితో పసుపు రైతులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.








# ఘనంగా సంక్రాంతి సంబరాలు

## - పోటా పోటీగా ముగ్గులు ఆకట్టుకుంటున్న రంగవల్లులు

**సూర్య కామారెడ్డి**

మకర సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మంగళవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 47వ వార్డు పరిధిలోని ప్రతి ఇంటి ముందర ఆడపడుచులు తెల్లవారుజామున లేచి దాదాపుగా 3 గంటలపాటు కష్టపడి చూడముచ్చటగా కనువిందు చేసే విధంగా వివిధరకాలైన ఆకర్షణీయమైన ముగ్గులు వేసి అట్టి ముగ్గులు వేసిన వాటిలో రకరకాల రంగులు అద్ది ముగ్గులు వేయడం పూర్తయినా తర్వాత అట్టి ముగ్గుల మధ్యన గోవు పెడతో బోబ్బమ్మలు తయారు చేసి అందులో గర్క గడ్డి, నేరేడుపండ్లు, పసుపు కుంకుమలు వేసి అగరువత్తులు ముట్టించి భక్తిశ్రద్ధలతో పూజించడం(మిగతా 2లో)







# సంబురాల సంక్రాంతి..

(మొదటి పేజీ తరువాయి)

రోజు కనుమ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సంక్రాంతి పండుగకి ఇందూరు లోగిళ్లు సరికొత్తగా ముస్తాబవుతున్నాయి. నేడు మకర సంక్రాంతి, రేపు కనుమ నిర్వహించనున్నారు. జీవితంలో భోగభాగ్యాలను కోరుకుంటూ మహిళలు నోములు నోచుకునేందుకు సిద్ధమవుతున్నారు..

**సంక్రాంతి ప్రాశస్త్యం..**

నక్షత్రాలు ఇరవై ఏడు. ఒక్క నక్షత్రానికి నాలుగు పాదాలుండగా మొత్తం 108 పాదాలుగా విభజించబడ్డాయి. తిరిగి 108 పాదాల్ని 12 రాశులుగా విభజించారు. సూర్యుడు నెలకో రాశిలో ప్రవేశిస్తాడు. సూర్యుడు ఏ రాశిలో ప్రవేశిస్తే ఆ కాలాన్ని ఆ రాశి పేరుతో వ్యవహరిస్తారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించినప్పుడు సంక్రాంతి అంటారు. హిందువులంతా పెద్దల నుంచి పిల్లల వరకు అత్యంత ప్రీతిపాత్రంగా ఆదరించే పండుగల్లో సంక్రాంతి ఒకటి. ఉదయం ఇంటి ఎదుట రంగులరంగుల ముగ్గులు వేస్తూ, పిండి వంటలతో ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి. ఎక్కడ చూసినా సంక్రాంతి కొనుగోళ్లతో సందడి నెలకొన్నది. విద్యాసంస్థలకు సెలవులు రావడంతో విద్యార్థులు పతంగులు ఎగురవేయడానికి ఆసక్తి చూపుతున్నారు. పిండి వంటల తయారీకి సామగ్రి, వంటనూనెల కొనుగోళ్లతో కిరాణా, సూపర్ మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. గంగిరెద్దులు, హరిదాసు సందడి నెలకొన్నది..సంక్రాంతి తర్వాతి రోజు కనుమ పండుగ వస్తుంది. దీనిని పశువుల పండుగ అని పిలుస్తారు. పల్లెల్లో పేదలకు పశువులే గొప్ప సంపద. అవి ఆరోగ్యంగా ఉంటే పాడి రైతుకు ఉత్సాహం. పంటల్లో వీటి పాత్ర ఎంతో ఉంటుంది. వాటిని ప్రేమగా చూసుకునే రోజుగా కనుమ పండుగను భావిస్తారు. అందుకే కనుమ రోజు పల్లెల్లో రైతులకు వ్యవసాయంలో సహకరించే పశువులను పూజించడం ఆచారం. పశువుల పాకలను చక్కగా అలంకరించి అక్కడ పాలు,కొత్త బియ్యంతో పొంగలి వండుతారు. ఆ పొంగలిని దేవుళ్లకు నైవేద్యం సమర్పించి తర్వాత పొలానికి తీసుకెళ్లి చల్లుతారు. దీనిని పొలా చల్లడం అంటారు. ఈ సందర్భంగా సంవత్సరంపాటు పండే పంటలు చీడపీడలు సోకకుండా కాపాడమని దేవతలను ప్రార్థిస్తారు. కనుమ రోజు గొబ్బెమ్మల పై గంగిరెద్దుల హడావిడి, హరిదాసుల రాకడ ఎడ్ల పందాలు, బంతిపూల తోరణాలు, కొత్త జంటల విహారాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటాయి.

## పసుపు బోర్డు ప్రకటించడం పై రైతుల హర్షం

**- రైతుల కళ నెరవేరిన రోజు. - పసుపు బోర్డు ఏర్పాటు పై రైతుల హర్షం.**

**- బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రైతాంగం**

**సూర్య మోర్తాడ్**

కొంతకాలంగా రైతుల ప్రధాన డిమాండ్ అయిన పసుపు బోర్డు కళను సహకారం చేసి, రైతుల కళ్ళలో ఆనందం నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పసుపు బోర్డు కోసం కృషిచేసిన ఎం పీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సంక్రాంతి పండగ పర్వదినం రోజున పసుపు బోర్డు ప్రకటించి రైతులకు బహుమతిని అందించినందుకు ఇది మర్చిపోలేని రోజుగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ని జాతీయ రహదారిపై రైతులు నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంపై మోర్తాడ్ మండల శాఖ పక్షాన సంబరాలు జరుపుకున్నారు. ఇది రైతుల విజయంగా నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు



చేశామన్నారు. ఈనాటికీ రెండు దశాబ్దాల కల నెరవేరిందని అన్నారు. ఢిల్లీ మహానగరంలోని జంతర్ మంతర్ వద్ద, ఆర్మూర్ ప్రాంతంలో ఎన్నో సార్లు ఉద్యమాలు చేశామన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని రోడ్డెక్కిన ఫలితం మాత్రం దక్కలేదన్నారు. రైతులు మొరపెట్టుకొని నాయకుడు లేరన్నారు. అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా మా రైతుల గోడు పై ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని పని బి జె పి కేంద్ర ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, అష్ట కష్టాలు పడి చివరికి పసుపు బోర్డు సాధించడం గొప్ప విజయమన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎం పీ అరవింద్ కు రైతుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు ఎంతో మేలు చేసే పసుపు బోర్డు తేవడం పై ఈ ప్రాంత రైతులు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ఒకప్పుడు పసుపు కు సరైన గిట్టుబాటు ధర లేక, పసుపు పంట తెగుళ్ల బారిన పడి పసుపు దిగుబడి రాక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### చలనాలు వేయడమే కాదు వాహనదారుల ప్రాణాలు కాపాడడం కూడా తమ బాధ్యత అంటున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్లకు పతంగులు గాలిపటాలు ఎగురావేయా దానికి ఆడుతున్న దారం తగలకుండా ఉండేందుకు వీలుగా మోటార్ సైకిల్ లకు తిగలను బిగించడం జరుగుతుంది అన్నారు. దీని వలన గాలిపటాలు ఎగురవేయడానికి మాంజా దారాన్ని మరేదైనా దారం గానీ వాహనం నడిపే వ్యక్తులకు తగలకుండా ఉంటుంది. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు మీ మీ మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ పెట్టుకొని జాగ్రత్తగా నడపాలని వీలైతే దారం లాంటివి తగలకుండా ఉంటుంది.ఈ విధంగా చేయాలని పోలీసులు కోరారు. అంతేగాక పతంగులు ఎగురవేసేవారుదారాన్ని వదిలివేయకూడదు అనిచైనా మాంజాలాంటివి వాడకుండా ఉండాలని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.




### ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్సై సుధాకర్

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వంర్యంలో నిర్వహించిన రంగవల్లి పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు లింగంపేట్ ఎస్సై సుధాకర్ బహుమతులు ప్రధానం చేశారు. మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న మెట్ల బావి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మండల కేంద్రానికి చెందిన హేమశ్రీ ప్రథమ విజేతగా నిలువగా ఆమెకు 5 తులాల వెండి. ఆకుల నవ్య ద్వితీయ విజేతగా నిలువగా ఆమెకు 3 తులాల వెండి,తృతీయ విజేతగా నిలిచిన మౌనికకు 2 తులాల వెండి, నాలుగో బహుమతిని శ్రీ బ్రాహ్మణికి రైస్ కుక్కర్,ఐదవ బహుమతిని గుజ్జరి సుప్రియకు ప్రెషర్ కుక్కర్ లను ప్రధానం చేశారు.ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు టిఫిన్ బాక్సులు బహుకరించారు.ఇట్టి ముగ్గుల పోటీలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,మండలం యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమయ్య,దూరిశెట్టి అశోక్,భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)



జరిగింది. ఎంతో కష్టపడి ముగ్గులు వేసిన ఆడపడుచులను స్థానిక 47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మినారాయణ ప్రోత్సాహించి అభినందించడం జరిగింది.

### పసుపు బోర్డు ఏర్పాటు పై హర్షం

**సూర్య,భీమ్‌గల్**



తెలంగాణ పసుపు రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా పసుపు బోర్డు ప్రకటించిందని బీజేపీ టౌన్ అధ్యక్షులు కనికరం మధు అన్నారు. బుధవారం భీంగల్ పట్టణం లో పసుపు బోర్డు ప్రకటన నేపథ్యంలో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి పియుష్ గొయల్, నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్ల సంధి ఈ ప్రాంతం పసుపు రైతులు ఎదురు చూస్తున్న కళ నెరవేర్చడం జరిగిందన్నారు. నిజామాబాదు లో పసుపు బోర్డు ఏర్పాటు తో పాటు బోర్డు చైర్మన్ గా పల్లె గంగారెడ్డి ని నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు ఎంపీ అరవింద్ విజయం అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పై ఈ ప్రాంతం రైతులు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, కేంద్రానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, హరిప్రసాద్, పఠాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు గా బాధ్యతలు తీసుకున్న కనికరం మధుని బీజేపీ శ్రేణులు సన్మానం చేశారు.

### సి.ఐ నవీన్ కుమార్ బదిలీ

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ సి.ఐ పి.నవీన్ కుమార్ పై అధికారులు బదిలీ వేటు వేశారు.నిజామాబాద్ హెడ్ క్వార్టర్స్ కి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచారం.గత కొన్ని రోజులుగా భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన పలు కేసుల్లో పోలీసులపై ఆరోపణలు రావడంతో బదిలీ చేసినట్లు సమాచారం.

### అక్కడ సంక్రాతి పండగ స్పెషల్ కాట్రే తాత పండగ

**- అసలు కాట్రే తాత ఎవరు...?**

**సూర్య, బిచ్కుంద**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లో కాట్రే తాత కు ప్రతేక పూజలు అక్కడ సంక్రాతి పండగ స్పెషల్. జనవరి మాసంలో వచ్చే మకర సంక్రాంతి ప్రతి ఒక్కరికి తెలిసిన పండుగ కానీ ఈ పండుగలోనే కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల పరిధిలో కాట్రే తాత అనే పండుగ కూడా జరుపుకునే ఆచారం అక్కడి వారిది. ఇంతకీ కాట్రే తాత ఎవరు.? అసలు అతనికి ఎందుకు పూజలు చేస్తారు. అది కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమ రోజు కాపరులు గ్రామ పొలిమేరలోని శివారు ప్రాంతం లోకి పశువులను తీసుకొని వెళ్లి మట్టితో కాట్రే తాత విగ్రహాన్ని తయారు చేసి పూజలు చేసి అక్కడే బంధుమిత్రులతో కలిసి భోజనాలు చేస్తారు. పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా పాడి పశువులు బాగా ఉండాలనే ఉద్దేశంతో కాట్రే తాతను పూజలు చేయడం అమావాయితీగా వస్తున్నదని తెలిపారు.

### ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య రెంజల్**



మండలంలోని ఆయా గ్రామాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహి ంచారు. మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని మూడు రోజుల పాటు భోగి, సంక్రాంతి, కనుమతో పండుగను జరుపుకుంటారు. ఉదయం నుండే ఇంటి ముందర ముగ్గులను చిన్నారులు, యువతులు వివిధ రూపాలలో వేసి రంగు రంగులతో సుందరంగా వేశారు.సంక్రాంతికి రకరకాల ముగ్గులు లోగిళ్ల ముందు దర్శనమిస్తాయి. రంగు రంగుల రంగవల్లికలు మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. గాలిపటాలు, గొబ్బిల్లు, ఇలా సంక్రాంతికి ఎన్నో పాటిస్తుంటారు. ఆ మూడు రోజులు ఎక్కడ చూసిన వాకిళ్లలో ముగ్గులు దర్శనమిస్తుంటాయి. గాలిపటాలను యువకులు చిన్నారులు ఎగురవేస్తూ ఆనందోత్సవాన్ని వ్యక్తం చేస్తారు. వేడుకలలో గ్రామస్తులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# కనుమ పండుగ రోజు గోవులకు ఘనంగా పూజలు.

## - కనుమ పండగ గురించి వివరించిన ముత్యాల సురేంద్రరావు

**సూర్య ఎల్లారెడ్డి**

సంక్రాంతి అంటే... ఒక్కరోజు జరుపుకునే పండుగ కాదు. మూడు రోజులు కుటుంబాలు అంతా కలిసి సంతోషంగా చేసుకుంటారు. కొత్త పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు చేసుకునే పండుగ ఇది. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, ఇక మూడో రోజు కనుమ. పంట చేతికి రావడానికి రైతులు అంతాఇంతా కష్టపడరు. ఆ కష్టంలో పశువుల సాయం వెలకట్టలేనిది. యజమాని ఆనందం కోసం అవి ఎంతగానో శ్రమిస్తాయి. వ్యవసాయంలోనే కాకుండా పాడి పశువుల ద్వారా కూడా గోమాతలు రైతన్నను ఆర్థికంగా ఆదుకుంటాయి. ఇలా తమ సంపదలకూ, సంతోషాలకూ కారణమైన పశువులను కృతజ్ఞతతో పూజించడమే కనుమ పండుగ ముఖ్య ఉద్దేశం. అందుకే కనుమ రోజును పశు వుల పండుగ అంటారు. రైతన్న కు ప్రకృతితో విడదీయలేని అనుబంధం ఉంటుంది. మట్టి - నీళ్లూ,చెట్టు చేమ అన్నీ రైతు అభివృద్ధికి సాయం చేస్తాయి. ఆ సాయానికి కృతజ్ఞతగా పండిన పంటను తాము మాత్రమే కాకుండా.. పశు వులతో, పక్షులతో పంచుకుంటారు. అందులో భాగంగా ఎల్లారెడ్డి పట్టణం లో మరియు



చుట్టుపక్కల గ్రామాల్లో గోవులను అందంగా అలంకరించి వాటి మెడలో పూలహారాలు వేసి వాటికి పూజలు చేసి కుంకుమ పసుపు చల్లి పూజలు చేశారు మహిళలు మరీ ముఖ్యంగా గో ప్రదక్షిణ చేశారు అనంతరం కనుమ పండగ ప్రాముఖ్యత గురించి ముత్యాల సురేందర్రావు మాట్లాడారు ఆయన మాట్లాడుతూ పిట్టల కోసం దాన్యపు కంకులు ఇంటి గుమ్మాలకు కడతామని అవులు, ఎద్దులకు పూజచేస్తామని. అన్నం పెట్టి పొలానికి నైవేద్యం పెడతా మన్నారు. అవి కూడా కుటుంబంలో భాగం... నాగలి కడితే పొలం దున్నుతాయి. బండి కడితే ఎరువూ, ధాన్యం మోసుకెళ్లాయి. గుంటుక కడితే.. వెంటనేళ్లను చదును చేస్తాయి. ఇలా రైతన్న ఏ పని చెప్తే ఆ పని చేస్తాయి పశువులు. ట్రాక్టర్లు లేని రోజుల్లో పశువుల కొట్టం లేని రైతు ఉండేవాడు కాదు. దీన్ని బట్టి అర్థం. చేసుకోవచ్చు. పశువులంటే . రైతు తీసే పంటలో సగం కష్టం పశువులదే అని! పశువులను కూడా తమ కుటుంబ సభ్యుల లాగే చూసుకునేంత ప్రేమ చాలా మంది రైతులకు ఉంటుంది. నాలుగు మోపుల గడ్డేసినందుకే వ్యవసాయంలో తన కష్టాన్ని పంచుకొని, అకలి తీరుస్తున్న ఈ పశువులకు ఇంత చేసిన తక్కువే అని అన్నారు

**పశువుల పూజ**

కనుమ రోజు.. రైతన్నలు ఆవులు, ఎద్దులతో తమకున్న అనుబంధాన్ని చాటుకుంటారు. వాటితో ఆ రోజు ఎలాంటి పనీ చేయించరు. ఉదయమే పశువులను నదీ తీరాలు లేదా చెరువుల దగ్గరికి తీసుకెళ్లి శుభ్రంగా కడుగుతారు. నుదుట పసుపు, కుంకుమలతో. బోటు పెట్టి.. వాటి మెడలో గలుగలమనే మువ్వల పట్టీలు కడతారు. కొమ్ములకు కూడా ప్రత్యేకంగా రంగులు వేసి అలంకరిస్తారు. తర్వాత వాటికి హారతి ఇచ్చి పూజ చేస్తారు. కొత్త ధాన్యంతో వండిన పొంగలి తినిపిస్తారు. కొంత ఆ పొంగలిని తమ పొలాల్లో చల్లుకుంటారు. అలా చేయడం వల్ల పాడిపంటలు వృద్ధి చెందుతాయని నమ్ము తామని అన్నారు. అందుకే కనుమ పండుగకు ఇంత విశిష్ట ఉందని ఆయన అన్నారు.

# గెలుపొందిన క్రికెట్ జట్లకు బహుమతులు ప్రధానం.

## - నాగిరెడ్డిపేట్ లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్.

**సూర్య నాగిరెడ్డి పేట్**



సంక్రాంతి పండగ సందర్భంగా నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ముగిసాయి. మూడు రోజులపాటు కొనసాగిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో 12 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి ని పోచారం క్రికెట్ జట్టు కైవసం చేసుకోని విజేతగా నిలిచింది, ద్వితీయ బహుమతిని జప్తి జాన్కంపల్లి క్రికెట్ జట్టు కైవసం చేసుకుంది. గెలుపొందిన క్రీడా జట్లకు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన పోచారం జట్టుకు రూ " 7,777 నగదు తో పాటు షీల్డ్ ను, ద్వితీయ బహుమతి గెలుపొందిన జప్తి జాన్కంపల్లి జట్టుకు రూ " 5,555 నగదు తో పాటు షీల్డ్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువత వివిధ క్రీడల్లో మంచి నైపుణ్యతను కలిగి ఉన్నారని, నేటి యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడల పైన ప్రత్యేక దృష్టిని సారించి క్రీడల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాగిరెడ్డిపేట మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహెద్ పాష,నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షుడు సాయ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఎ నాగేశ్వర్,కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, ఫారూఖ్, సుధాకర్, మురళి, సంతోష్, కలీం, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లు అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య మాక్లూర్**



పోస్టర్లు అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ ఠాణాలో బీజేపి నాయకులు బుధవారం పిర్యాదు చేశారు.ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గానికి రావద్దు అంటూ అతికించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్,మండల ఉపాధ్యక్షుడు రవియదవ్,మదారి రాజేశ్వర్,రమేష్,సురేశ్,ప్రభాకర్,సతీష్,శివకుమార్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవం సందర్భంగా వాహన దారులకు అవగాహన పోస్టర్ల పంపిణీ

**సూర్య కామారెడ్డి**



జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా బుధవారం రోజున కామారెడ్డి పట్టణంలోని స్థానిక సిరిసిల్ల రోడ్డు ప్రాంత ంలో అక్కడ ద్విచక్ర ఆటోలు వాహనదారులకు ప్రత్యేకంగా అవగాహన కలిగించడం జరిగిందని ఏ ఎం బి ఏ జంగిటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు అంతేకాకుండా రోడ్డు భద్రత పోస్టర్లను . ఆటోలకు అంటించడం జరిగింది అంతేగాకుండా ప్రత్యేకంగా కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది అన్నగారులకు అనేక మైనటువంటి సూచనలు సలహాలు చేయడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమంల జె శ్రీనివాస్ రెడ్డి మరియు సహాయం మోటర్ వాహన తనిఖీ అధికారులు రాంగ్ తోటి కానిస్టేబుల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది

## - కింగ్స్ యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి.

**సూర్య . బీర్కూర్.**

బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామములో గత మూడు రోజుల నుండి సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆటగాళ్లకు బహుమతులను ప్రధానం చేశారు. కింగ్స్ యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి మాట్లాడుతూ ఓటమి గెలుపులకు నాంది అని ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామంలో క్రీడలను నిర్వహించడానికి యువత ముందుకు వస్తే అన్ని విధాల కింగ్స్ యూత్ తరఫున సహకారం అందిస్తామని రాబోవు రోజులలో కూడా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు లైబ్రరీని కూడా ఏర్పాటు చేస్తామని బాన్సువాడ నియోజకవర్గంలోనే కిష్టాపూర్ గ్రామం ఆదర్శముగా ఉండాలని తెలిపారు.తదనంతరం పోటీలలో మొదటి బహుమతి గా వీరాపూర్ మరియు రెండవ బహుమతి కిష్టాపూర్ వివేకానంద యూత్ ఆటగాళ్లకు కప్పుతో పాటు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లని బాబురావు, ఉప సర్పంచ్ నరసారెడ్డి, గ్రామ పెద్దలు సాయిలు, గంగాధర్ ,రాధాకృష్ణ ,కింగ్స్ యూత్ సభ్యులు భాస్కర్, సాయిలు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ క్యాలెండర్ ఆవిష్కరించిన మన్నె కృష్ణ.

## - ఆర్థిక ,అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెంకటపూర్ గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై బుధవారం అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ను. ఆవిష్కరి ంచారు.అనంతరం స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ మన్నె క్రిష్ణ మాట్లాడుతూ, మనం మన ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత, ప్రజలందరూ,మనం సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని, మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని, బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చుని, వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చు ,వీటితోపాటు మనకు ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలని, మరియు ప్రజా ప్రయోజత పథకాలైనా కేంద్ర ప్రభుత్వ పథకాలను, తెలుసుకోవచ్చును ,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు

# వాలీబాల్ క్రీడలో విజేతగా నిలిచిన ఛత్రపతి శివాజీ యూత్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్ద్ గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామానికి చెందిన గొల్ల సాయిరాం యాదవ్ యువకులకు వాలీబాల్ క్రీడలు నిర్వహించారు.ఇట్టి వాలీబాల్ పోటీల్లో గ్రామానికి చెందిన 12 జెట్లు పాల్గొనగా చత్రపతి శివాజీ యూత్ విజేతగా నిలువగా,హైందవ సేన యూత్ ద్వితీయ బహుమతి,అంబేద్కర్ యువజన సంఘం తృతీయ బహుమతి గెలుపొందడం జరిగింది.వారికి సాయిరాం యాదవ్ షిల్డ్ లను బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామంలో వాలీబాల్ ఫోటీలను నిర్వహించినట్లు తెలిపారు.క్రీడల్లో గెలుపోటములు సహజమ న్నారు. వాలీబాల్ ఆటలో క్రీడా నైపుణ్యం చూపిన క్రీడాకారులను ఆయన అభినందించారు.గ్రామానికి చెందిన క్రీడాకారులు సాయిరాం యాదవ్ కు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, అఖిలేష్ యాదవ్,వివిధ గ్రామాల క్రీడాకారులు,గ్రామ యువకులు,గ్రామ పాల్గొన్నారు.

# క్రికెట్లో జాతీయ స్థాయికి ఎదిగిన డిగ్రీ కళాశాల విద్యార్థు లు

## - కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి దాసరి గోరఖ్నాథ్ క్రికెట్ లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలలో కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాజీబ్ బి.ఎస్సి (తృతీయ సంవత్సరం ) దాసరి గోరకనాథ్ బి .ఏ (తృతీయ సంవత్సరం) ఉత్తమ ప్రదర్శనతో జాతీయస్థాయికి ఎంపికై తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఈనెల 18 నుండి నిర్వహించే పోటీలకు కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని ఇన్చార్జి పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక అవడం గర్వించదగ్గ విషయమని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ,ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొనుటకు, వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య, పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్ , విభాగఅధిపతులు మరియు అధ్యాపకులు విద్యార్థులను ప్రశంసించి అభినందించారు.

# నేడే సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే

**సూర్య మోర్తాడ్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మోర్తాడ్ మండలం పరిధిలో యోగ్యం కానీ భూముల సర్వే నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రైతు సర్వే నిర్వహించేటప్పుడు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలన్నారు. ఈనెల 26 నుండి రైతు భరోసా నిధుల పంపిణీ ప్రారంభ మవుతున్న తరుణంలో సాగుకు యోగ్యం గాని భూముల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పకడ్బందీగా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. భూమి హక్కుదారులు సర్వే అధికారులకు వారి వారి సర్వే అధికారులకు సహకరించి రైతులకు సంబంధించిన వివరాలు భూమి సరిహద్దులు చూపాలని ప్రకటనలు సూచించారు. ఈ సర్వే వల్ల సాగులో ఉన్న భూమి విస్తీర్ణం సాగులో లేని భూమి విస్తీర్ణం పూర్తిగా సర్వే వల్ల గుర్తించబోతున్నట్లు హరీష్ కుమార్ స్పష్టం చేశారు. సర్వే అనంతరం రైతు భరోసా నిధులను పూర్తి వివరాలతో భూమి సరిహద్దులు చూపి రికార్డులో నమోదు చేసుకోవాలని హరీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సర్వే నిర్వహించే వివరాలు గ్రామాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 16 న మోర్తాడ్, వడ్యాట్, దొన్కల్, పాలెం గ్రామాల్లో సర్వే నిర్వహించగా, 17 న ధర్మోరా, ధోన్ పాల్, మోర్తాడ్, శెట్ పల్లి, గ్రామాల్లో కాగా 18 న తిమ్మాపూర్, సుంకేట్ గ్రామాల్లో సర్వేలు జరుగుతున్నట్లు ప్రకటనలో తెలిపారు. పైన తెలిపిన తేదీల్లో రైతులు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉండాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గం సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకొని సుఖశాంతులతో వర్ధిల్లాలి

### - జిల్లా కాంగ్రెస్ నాయకుడు బైండ్ల సుదర్శన్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలందరూ రైతులకు చేతికొచ్చిన పంటను ఆర్థికంగా ఎదగాలని కామారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైండ్ల సుదర్శన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి లోని గ్రామీణ రైతులు పండుగను ఘనంగా జరుపుకోవాలని అంతేకా కుండా సుఖశాంతులతో ప్రశాంతమైన వాతావరణంలో ఈ పండుగను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా మరింత అభివృద్ధి పతంలో దూసుకుపోతుందని ఆయన అన్నారు. పండుగ సందర్భంగా ఎల్లవేళలా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నాయకత్వంలో అన్ని జిల్లాల కంటే కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రీకాంత్ రెడ్డి దీక్ష విరమణ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎదుట మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్,గ్రీన్ జోన్ లను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ రైతు శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన ఆమన్ నిరాహార దీక్ష ను మూడో రోజు రైతుల అభిప్రాయం మేరకు రైతు శ్రీకాంత్ రెడ్డి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా రైతు శ్రీకాంత్ రెడ్డి కి రైతులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈనెల 19 న అడ్లూర్ ఎల్లారెడ్డి లో రైతు కార్యచరణ కమిటీ 8 వెళ్లిన గ్రామాలు సమావేశమై మొదటగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అల్లి, ఎల్లాడి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డిలను కలిసి జీవో రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జీవో కాపీ రైతులకు అందజేయాలని కలవనున్నారు. అనంతరం వారు స్పందించకపోతే రోజుకో గ్రామంలో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో బుధవారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పురం రాజమౌళి పట్టణంలోని నిరుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత దృశ్య నిరుపేద వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని తనవంతుగా దుప్పట్లను పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల, నిరుపేదల పట్ల సేవ భావం చూపించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు చెప్పారు.సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ రైజింగ్ స్టార్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమని, గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని ఆయన సూచించారు. గెలుపొందిన కుమ్మరి గల్లి క్రీడాకారులను అభినందించాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, సమాచార హక్కు చట్ట జిల్లా ప్రతినిధి రవీందర్, క్రీడాకారులు, పట్టణవాసులు పాల్గొన్నారు

## బస్వాపూర్ లో క్రీడాకారులకు నగదు పురస్కారం అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం నిర్వహించిన బస్వాపూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమంలో విజయం సాధించిన జట్టుకి లంబాడి స్వామి యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా గ్రామ మాజీ సర్పంచ్ తుడుం పద్మ స్వామి 3 వేల రూపాయలు, అదేవిధంగా వాలీబాల్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తనవంతుగా ఎల్లప్పుడూ సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు

## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య బోధన్ టౌన్**

బోధన్ పట్టణంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వేకువ జాము నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి అర్చకులు మనోజ్ వేద మంత్రోచ్చారణాల నడుమ అర్చనలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం బాబా చిత్ర పటానితో పట్టణంలోని పలు వీధుల గూండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ రావు కులకర్ణి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ, మురళి, సాయిలు, వినోద్ పట్వారీ, రామరాజు, సింధి విజయ్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను కలిసిన జిల్లా ఉద్యోగ నాయకులు

**సూర్య ఇందూరు**



ఆర్టీసీ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ కలిసిన ఆర్టీసీ నాయకులు.. కరీంనగర్ పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రో శ ఖాన్ ను నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ రీజినల్ నాయకులు కలిసి ఆర్టీసీ ఉద్యోగుల సమస్య లు మరియు సస్పెన్షన్, రిమూవల్ అయిన సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఈడి గారు సాధ్యమైన వాటిని తొందరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎస్సి, ఎస్టీ రీజినల్ ప్రధాన కార్యదర్శి మధుకర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్మూర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మోహన్, రీజినల్ ప్రచార కార్యదర్శి దత్తాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా మత్తడి పోచమ్మ పండుగ కుస్తీ పోటీలు

**సూర్య, బిచ్కుంద**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం హస్గుల్ గ్రామంలో మత్తడి పోచమ్మ పండుగ సందర్భం గా ఎడ్ల బండ్ల ఊరేగింపు మరియు కుస్తీ పోటీలు అంగరంగ వైభవం గా జరిగాయి. ఈ కుస్తీ పోటీలో మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణ నుండి కుస్తీ పైల్వాన్ లు తరలి వచ్చి కుస్తీ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మార్కెట్ వైస్ చైర్మన్ కొంగల శంకర్, మాజీ సర్పంచ్ మారుతీ, మాజీ ఎంపీటీసీ నారాయణ, విట్టల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగనాథ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, సిద్దప్ప పటేల్,నౌషా నాయక్, మున్నీర్ మండల కాంగ్రెస్ నాయకులు, బి ఆర్ యస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటి విజేతలకు బహుమతులు అందజేత

**సూర్య రెంజల్**



సంస్కృతి-సాంప్రదాయాలను ఆచరిస్తూ నేటి తరానికి పండుగలు విశిష్టతను తెలిపేందుకే పోటీలను నిర్వహించడం జరుగుతుందని మేము మీ కోసం సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండలంలోని దూపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంటి ముందర మహిళామణులు, యువతులు వేసినటువంటి ముగ్గుల పరిశీలించి విజేతలుగా ప్రకటించి ప్రోత్సాహక బహుమతులను అందజేసి నట్లు ఆయన తెలిపారు. నేటి తరంలో యువతీ,యువకులు తమ సాంప్రద మైనటువంటి పండుగలను మర్చిపోతున్నారని, సాంప్రదాయ పండుగలను వారికి గుర్తు చేసేందుకై ప్రతిభను బయటపెట్టేందుకై, పోటీలను నిర్వహిం చడం గత కొన్ని సంవత్సరాలుగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ బహుమతుల అందజేత కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, మహేష్, శీను ,ప్రశాంత్, పవన్, మహేష్, కళ్యాణ్, గంగాధర్, రవి, సాయిలు, సహదేవ్, గంగారెడ్డి, అబ్బయ్య, బల్ల మల శ్రీ,కాంత్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాల అందజేత

**సూర్య రెంజల్**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని చిన్నారులకు, యువతకు గాలిపటాలను అందించినట్లు మాజీ వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్ తెలిపారు. మంగళవారం గ్రామంలోని చిన్నారులకు, యువతకు సంక్రాంతి ప్రాముఖ్యతను తెలుపుతూ గాలిపటాలను అందించి, సంక్రాంతి సంబరాలు పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా గాలిపటాలను ఎగురవేస్తే సూర్య కిరణాలతో శరీరంలో విటమిన్ డి లభిస్తుందని, చలికాలంలో సూర్య రష్మీ లేకపోవడంతో, విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. సూర్య రష్మి అందాలని ఉద్దేశంతోనే సనాతన ధర్మంలో గాలిపటాలను ఎగురవేసే ఆచారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, రవి, అరవింద్, సాయి, అనిల్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## మాస్టర్ ప్లాన్ నుంచి ఇండస్ట్రియల్ జోన్,

# గ్రీన్ జోన్ ఎత్తివేయాలని యువ రైతు అమరన నిరాహార దీక్ష

### - కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టిన యువరైతు

### - ఆరు గ్రామాల రైతుల సంఘీభావం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లో పంటలు పండించుకుంటున్న రైతుల భూముల్లో ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ లు ఏర్పాటు చేయడంతో ఎన్ని గ్రామాల రైతుల గత ఏడాది క్రితం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం విధితమే. ప్రతిపక్ష పార్టీలకు ఈ రైతుల ఆందోళన కు సంఘీభావం తెలిపి ఆందోళన కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఆ డ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల రాములు తమ భూములు ఇండస్ట్రియల్ జోన్ లో పోతాయని ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్న ఘటనతో రైతు ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడమే కాకుండా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు రైతులు. రైతులకు సంఘీభావంగా అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వచ్చి రైతులకు సంఘీభావం తెలిపి ఉద్యమంలో పాల్గొన్నారు. రైతులు పండించుకున్న భూముల్లో ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసిన రైతుల కు మాస్టర్ ప్లాన్ నుంచి రైతులకు సంబంధించిన భూములలో గ్రీన్ జోన్ ఇండస్ట్రియల్ జోన్ ఎత్తివేస్తామని ప్రకటించారు. దీంతో రైతులు ఉద్యమాన్ని విరమించారు. అప్పటికే ఎన్నికల రావడంతో ప్రతిపక్ష పార్టీలైన బిజెపి కాంగ్రెస్



పార్టీలకు చెందిన నాయకులు రైతులకు మద్దతుగా నిలిచి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాస్టర్ ప్లాన్ ఎత్తివేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అన్ని పార్టీలు స్పందించి రైతుల కు అండగా నిలిచాయి. గత సంక్రాంతి పండుగ నాడు రైతులు కామారెడ్డి ప్రధాన వీధులలో ముగ్గులు వేసి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యేగా బిజెపి కి చెందిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలుపొందారు. మాస్టర్ ప్లాన్ ఉద్యమం సమయంలో రైతులకు అండగా నిలబడి ఉద్యమం లో పాల్గొన్న వెంకటరమణారెడ్డికి 8 గ్రామాల రైతులు అండగా నిలిచి ఎన్నికల్లో గెలుపు కృషి చేశారు. వెంకటరమణ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది అవుతున్న మాస్టర్ ప్లాన్ విషయం మాట్లాడకపోవడం కనీసం అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఊసేతకపోవడం తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న మాస్టర్ ప్లాన్ రద్దు గురించి ప్రకటన చేయక పోవడంతో ఎనిమిది గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. సదాశివ్ నగర్ మండలం వడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన యువరైతు శ్రీకాంత్ రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యేలకు అధికారులకు మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని తెలియజేస్తూ అమరననిరాహార దీక్షకు కూర్చున్నారు. ఎనిమిది గ్రామాల రైతులు శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లో ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ రైతుల పంట పొలాల నుంచి ఎత్తి వేయాలని రైతు శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నా రూ. కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి టేక్ రియల్ లింగాపూర్ ఎలిచిపూర్ అడ్లూరు ఎల్లారెడ్డి అడ్లూరు కుప్రియాల్ రంగంపేట్ గ్రామాల రైతులు మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కామారెడ్డి ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు స్పందించి రైతుల కు అండగా నిలిచి రైతుల పంట పొలాల నుంచి ఇండస్ట్రియల్ జోన్ జోన్లను ఎత్తివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 1193 ఎకరాలు రైతులు పంటలు పండించే భూములను మాస్టర్ ప్లాన్ లో చేర్చడం ఎత్తివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే మరో దపా ఉద్యమాన్ని లేవనెత్తుతామని రైతులంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మాస్టర్ ప్లాన్ లో 8 గ్రామాల రైతుల పంట పొలాల భూములను తీసివేయాలని కోరుతున్నారు. యువరైతు శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన అమరణ నిరాహార దీక్ష ఉద్యమం ఎటువైపు వెళు తుందో వేచి చూడాల్సిందే. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందిస్తారా లేక రైతులు రోడ్డు ఎక్కవలసి వస్తుందో వేచి చూడాల్సిందే.

## యువ రైతు అమరణ నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ నాయకుల సంఘీభావం

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు యువ రైతు శ్రీకాంత్ రెడ్డి సోమవారం అర్ధరాత్రి నుంచి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మంగళవారం మద్దతు తెలిపిన మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాగయ్య లు మద్దతు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు రైతు శ్రీకాంత్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్షకు పూలమాలవేసి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.భాగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయ భూముల నుండి ఇండస్ట్రియల్ గ్రీన్ జోన్ ఎత్తివేస్తామని చెప్పారని కానీ అది అధికారికంగా జీవో కాపీ ప్రకటించలేదని అప్పుడున్న ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ అధికారంలోకి రాగానే అధికారికంగా ప్రకటించి రద్దుచేసి జీవో కాపీని రైతులకు ఇస్తామని చెప్పారని అది ఇంతవరకు అమలు చేయడం లేదని , మున్సిపల్ పరిధిలోని 8 విలీన గ్రామాలు 1195 ఎకరాల భూమి రైతులు ఆందోళన చెందుతున్నారని రైతు శ్రీకాంత్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలపడం జరిగిందని వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేస్తున్నట్లు అధికారికంగా జీవో కాపీ జారీ చేయాలని లేకపోతే మా ఎమ్మార్పీఎస్ పక్షాన రైతు శ్రీకాంత్ రెడ్డి ఆమరణ దీక్షకు రైతులకు మద్దతుగా ఉంటామని కోరారు.



## జంగంపల్లిలో ఆతేల్లి కిష్టయ్య స్మారక క్రీడా పోటీలు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామంలో స్వర్గీయ అత్తిలి కిష్టయ్య జ్ఞాపకార్థం సంక్రాతి పండుగ పురస్కరించుకొని మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సోమర్ పేట్ ప్రథమస్థానం, జంగంపల్లి సీనియర్స్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వాహకుడు అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగిందని, సహకరించిన క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పావని మోహన్ రెడ్డి, నవీన్,హరి ప్రసాద్,రమ్య, సందీప్, శివలింగం,వాసు,నరేందర్, ప్రవీణ్ గౌడ్,ప్ర పసాద్,ప్రవీణ్,రమేష్, నాగభూషణమ్,బన్నీ,రాము జంగంపల్లి యువజన సంఘాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## క్రికెట్లో జాతీయ స్థాయికి ఎదిగిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

### - కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి దాసరి గోరఖ్నాథ్ క్రికెట్ లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలలో కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాజీబ్ బి.ఎస్సి (తృతీయ సంవత్సరం ) దాసరి గోరకనాథ్ బి .ఏ (తృతీయ సంవత్సరం) ఉత్తమ ప్రదర్శనతో జాతీయస్థాయికి ఎంపికై తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఈనెల 18 నుండి నిర్వహించే పోటీలకు కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని ఇన్చార్జి పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక అవడం గర్వించదగ్గ విషయమని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ,ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొనుటకు, వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య, పిడి డాక్టర్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్ , విభాగఅధిపతులు కులు విద్యార్థులను ప్రశంసించి అభినందించారు.

## సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ క్యాలెండర్ ఆవిష్కరించిన మన్నె కృష్ణ.

### - ఆర్థిక ,అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం..!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై బుధవారం అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ను. ఆవిష్కరి ంచారు.అనంతరం స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ మన్నె క్రిష్ణ మాట్లాడుతూ, మనం మన ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత, ప్రజలందరూ,మనం సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని, మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని, బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని, వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చు ,వీటితోపాటు మనకు ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలని, మరియు ప్రజా ప్రయోజత పథకాలైనా కేంద్ర ప్రభుత్వ పథకాలను, తెలుసుకోవచ్చును ,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు

## పోస్టర్లు అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య మాక్లూర్**

పోస్టర్లు అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ ఠాణాలో బీజేపి నాయకులు బుధవారం పిర్యాదు చేశారు.ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ ఆర్మూర్ నియోజకవర్గానికి రావద్దు అంటూ అతికించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్,మండల ఉపాధ్యక్షుడు రవియదవ్,మదారి రాజేశ్వర్,రమేష్,సురేశ్,ప్రభాకర్,సతీష్,శివకుమార్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడలో విజేతగా నిలిచిన ఛత్రపతి శివాజీ యూత్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామానికి చెందిన గొల్ల సాయిరాం యాదవ్ యువకులకు వాలీబాల్ క్రీడలు నిర్వహించారు.ఇట్టి వాలీబాల్ పోటీల్లో గ్రామానికి చెందిన 12 జెట్లు పాల్గొనగా చత్రపతి శివాజీ యూత్ విజేతగా నిలువగా,హైందవ సేన యూత్ ద్వితీయ బహుమతి,అంబేద్కర్ యువజన సంఘం తృతీయ బహుమతి గెలుపొందడం జరిగింది.వారికి సాయిరాం యాదవ్ షిల్డ్ లను బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామంలో వాలీబాల్ ఫోటీలను నిర్వహించినట్లు తెలిపారు.క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. వాలీబాల్ ఆటలో క్రీడా నైపుణ్యం చూపిన క్రీడాకారులను ఆయన అభినందించారు.గ్రామానికి చెందిన క్రీడాకారులు సాయిరాం యాదవ్ కు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, అఖిలేష్ యాదవ్,వివిధ గ్రామాల క్రీడాకారులు,గ్రామ యువకులు,గ్రామ పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవం సందర్భంగా వాహన దారులకు అవగాహన పోస్టర్ల పంపిణీ

**సూర్య కామారెడ్డి**

జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా బుధవారం రోజున కామారెడ్డి పట్టణంలోని స్థానిక సిరిసిల్ల రోడ్డు ప్రాంత ంలో అక్కడ ద్విచక్ర ఆటోలు వాహనదారులకు ప్రత్యేకంగా అవగాహన కలిగించడం జరిగిందని ఏ ఎం బి ఏ జంగిటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు అంతేకాకుండా రోడ్డు భద్రత పోస్టర్లను . ఆటోలకు అంటించడం జరిగింది అంతేగాకుండా ప్రత్యేకంగా కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది అన్నగారులకు అనేక మైనటువంటి సూచనలు సలహాలు చేయడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమంల జె శ్రీనివాస్ రెడ్డి మరియు సహాయం మోటర్ వాహన తనిఖీ అధికారులు రాంగ్ తోటి కానిస్టేబుల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.